

పవన్ కల్యాణ్ మీద అందుకే ఆ వ్యాఖ్యలు చేశా: ఉండవల్లిలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

Aruna Bhumi Telugu Daily

RNI APTEL/25/A1236

# అరుణభూమి

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

జాతీయ తెలుగు దినపత్రిక

అరుణభూమి దినపత్రికకు
విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన అరుణభూమి తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు సంపుటి : 01 సంచిక : 173, ఎడిటర్ : ఆర్ చంద్రశేఖర్ రావు పేజీలు : 08, వెల రూ. 2 రూ/ శనివారం 06-12 - 2025

## రాజుగారికి ఒక న్యాయం, రెడ్డిగారికి మరో న్యాయమా?



❇ఆలయాల్లో దొంగతనాలపై ప్రభుత్వానిది పక్షపాత వైఖరి అని శ్యామల ఆరోపణ

❇సింహాచలం హుండీ దొంగతనంపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్న

❇తిరుమల కొండలపై బీఆర్ నాయుడు వ్యాఖ్యలపై పవన్ స్పందించాలని డిమాండ్

ఆలయాలకు సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం పక్షపాత ధోరణితో మిగతా 2లో

నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ

# మీరు అదృష్టవంతులు

### ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల మైండ్‌సెట్ మారాలి

### ప్రభుత్వ పాఠశాలలపై చిన్నచూపు వద్దు

### పాఠశాలల నుంచి రాజకీయాలను పూర్తిగా దూరం చేశాం

### విద్యా సంస్కరణల కోసం పవన్ కల్యాణ్ సలహాలు తీసుకుంటున్నాం

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తల్లి త్యాగాన్ని గుర్తు చేసిన లోకేశ్

2029 నాటికి ఏపీ విద్యావ్యవస్థను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామన్న లోకేశ్

విద్యతో పాటు నైతిక విలువల బోధనకు అధిక ప్రాధాన్యం

బడిని బలోపేతం చేసేందుకు మెగా పీటీఎం కార్యక్రమాలు

పాఠశాలల అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని స్పష్టం

"మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి

మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు.

మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు.కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు.

ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు.

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు.

"ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది.

విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు.



"పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్‌గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిసైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు.

"మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి. మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు. మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు. కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు. ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా తాను తన కుమారుడు దేవాన్ష్ పీటీఎంకు మిగతా 2లో

## మీ దేవుడి విషయంలో ఇలాగే వ్యవహరిస్తారా?



⌘వైసీపీ అధినేత జగన్ పై టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

⌘పరకామణి దొంగతనంపై జగన్ వ్యాఖ్యలపై భానుప్రకాశ్ ఆగ్రహం

⌘కల్తీ నెయ్యి, చోరీ వ్యవహారంపై బహిరంగ చర్చకు సవాల్

⌘సిట్ అధికారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

వైసీపీ అధినేత జగన్ పై టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని పరకామణిలో చోరీ, కల్తీ నెయ్యి వాడకంపై మిగతా 2లో

## పాకిస్థాన్ త్రివిధ దళాలకు అధిపతిగా మునీర్

పాక్ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌గా అసిమ్ మునీర్

దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా మారిన ఆర్మీ మాజీ చీఫ్

త్రివిధ దళాల సమన్వయం కోసం కొత్తగా సీడీఎఫ్ పదవి ఏర్పాటు



పాకిస్థాన్ ప్రభుత్వం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ దేశ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను కొత్తగా సృష్టించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ పదవిలో నియమించింది. మిగతా 2లో

## ఎడారిలో కూలిన అమెరికా యుద్ధ విమానం

అమెరికా వైమానిక దళానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానం కాలిఫోర్నియా ఎడారిలో కూలిపోయింది.



ట్రోనా (యూఎస్): అమెరికా వైమానిక దళానికి చెందిన అత్యాధునిక యుద్ధ విమానం కాలిఫోర్నియా ఎడారిలో కూలిపోయింది. పైలట్ ముందుచూపుతో విమానం కుప్పకూలడానికి మిగతా 2లో

## "సోమాలియా వలసదారులు అమెరికాకు పెనుభారంగా మారారు.

వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ధ్వజమెత్తారు. ఈసారి సోమాలియా దేశం, ఆ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు.



వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ధ్వజమెత్తారు. ఈసారి సోమాలియా దేశం, ఆ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పనిలో పనిగా మిన్నెసోటా డెమొక్రటిక్ నేత ఇల్హాన్ ఒమర్‌ను ఉద్దేశిస్తూ పరుష పదజాలంతో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

"ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు,

# అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు

### ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

చిలకలూరిపేటలో పేరెంట్-టీచర్స్ మీటింగ్‌కు హాజరైన పవన్ కల్యాణ్

ఉపాధ్యాయులు దైవసమానులని, వారిని గౌరవించాలని సూచన

ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి

పాఠశాలకు 25 కంప్యూటర్లతో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ

'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంతో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్న పవన్



"ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది మిగతా 2లో

## భారత్‌కు రష్యా నిజమైన స్నేహితుడు



భారత్‌లో పర్యటిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. హైదరాబాద్ హౌస్‌లో 23వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు.

ఈ భేటీలో మోదీ-పుతిన్ మధ్య కీలక చర్చలు జరిగాయి.

ఢిల్లీ: భారత్‌లో పర్యటిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. హైదరాబాద్ హౌస్‌లో 23వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. మిగతా 2లో

నాలుగు గోడల మధ్య మూడు గంటల

# ప్రెస్ మీట్ తో జగన్ సాధించిందేంటి?

### జగన్ ప్రెస్ మీట్ ఓ డ్రామా అంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

పిన్నెల్లి, జోగి రమేశ్ వంటి వారిని జగన్ వెనకేసుకొస్తున్నారని విమర్శలు

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పకడ్బందీగా అమలు చేస్తోందని వెల్లడి

సంక్షేమ పథకాల అమలుతో ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టీకరణ



వైసీపీ అధినేత జగన్ ఇవాళ నిర్వహించిన సుదీర్ఘ మీడియా సమావేశంపై రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నాలుగు గోడల మధ్య మూడు గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారు?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా మిగతా 2లో

## 7న కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలపై మహాధర్నా



❖ఈ నెల 7న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్కు వద్ద.. కాంగ్రెస్ రెండేళ్ల పాల నా వైఫల్యాలపై 'గల్లంతైన గ్యారంటీలు – నెరవేరని వాగ్దానాలు, ప్రజా వంచనకు రెండేళ్లు' నినాదంతో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వెల్లడించారు.

❖హిల్ట్ పాలసీ, జీహెచ్ఎంసీలో పురపాలికల విలీనం, మొత్తంగా పాలనా వైఫ ల్యాలను ఎండగట్టేలా దీనిని చేపడుతున్నా మన్నారు. మిగతా 2లో

పాలసీని వెనక్కి తీసుకునేదాకా పోరాడతాం

రేవంత్ రెడ్డి భారీ భూకుంభకోణం.. మేం వచ్చాక భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

గజం లక్షన్నర ఉంటే 4 వేలకే కట్టబెట్టే కుట్ర

జీడిమెంట్ల పారిశ్రామికవాడలో పర్యటించిన కేటీఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ బృందం

అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి కొండ అని విమర్శ

ఢిల్లీకి మూటలు పంపించే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వ్యాఖ్య

కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు.

హైదరాబాద్ పారిశ్రామికవాడల్లోని రూ. 5 లక్షల కోట్ల విలువైన భూములను దోచుకునేందుకు 'హిల్ట్ పి' తెచ్చిందంటూ బీఆర్ఎస్ పోరుబాట చేపట్టింది.

ఇందులోభాగంగా కేటీఆర్ గురువారం మేడ్చల్ జిల్లా జీడిమెట్ల, షాపూర్‌నగర్‌లో పర్యటించారు.

పారిశ్రామికవాడలోని హమాలీల అడ్డా వద్ద కార్మికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పరిశ్రమల భూముల్లో కమర్షియల్

# కాంప్లెక్స్‌లు, విల్లాలా?

### పారిశ్రామిక భూములను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నారు

### గజం రూ.లక్షన్నర ఉంటే, ప్రభుత్వం కేవలం రూ.4 వేలకే ఇస్తోంది.

### హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ రూ.5 లక్షల కోట్ల భారీ భూకుంభకోణం

కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ పారిశ్రామికవాడల్లోని మిగతా 2లో



ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుతం తక్కువ ధరకు విక్రయించిన భూములను వెనక్కి తీసుకుంటామని, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల పారిశ్రామిక పార్క్‌లో పర్యటించింది.

## మీరు కన్వెర్షన్ చేసిన ప్రతి గజం వివరాలు బయటపెడతా..



▶▶బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

▶▶ఆక్షన్ లో కొనుగోలు చేసిన భూములు అన్నింటిని వెనక్కి తీసుకుని భూముల కన్వెర్షన్ రద్దు చేస్తామంటున్నారు..మీరు చేసినవన్నీ మేము వెనక్కి తీసుకుంటున్నామా? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిగతా 2లో

Aruna Bhumi Telugu Daily
RNI APTEL/25/A1236
అరుణభూమి
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 06-12-2025

# శ్రమశక్తి నగర్‌లో థీమ్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన

## పెందుర్తి 97వ వార్డు అభివృద్ధిలో మరో ముందడుగు




ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: పెందుర్తి నియోజకవర్గం జివిఎంసీ 97వ వార్డు చిన్నముసిడివాడ గ్రామంలోని శ్రమశక్తి నగర్ కాలనీలో 1 కోటి 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే థీమ్ పార్క్‌కు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. పెందుర్తి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నగర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై స్థానిక అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. వార్డు కార్పొరేటర్ వసంత శంకర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జోన్ 8 జోనల్ కమిషనర్ శంకర్రావు, జీవిఎంసీ ఇంజినీరింగ్ విభాగపు అధికారులు శ్రీనివాసరావు, పార్వతి, స్థానిక తెలుగుదేశం నాయకులు సేనాపతి శంకర్రావు, పిఎసిసిఎస్ చైర్మన్ అయితే సింహాచలం, సేనాపతి లీలాధరావు, 96వ వార్డు అధ్యక్షులు సంతోష్, 94వ వార్డు ప్రతినిధి పిన్నింటి పార్వతి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సభ్యురాలు వరూధిని, నాయకులు కరకదేవుడు, మడక బంగారురాజు, అర్జున్ చౌదరి, తైనాలా మహేష్ తదితరులు పాల్గొన్నారు. చిన్నముసిడివాడ గ్రామ పెద్దలు, శ్రమశక్తి నగర్ కాలనీ ప్రజలు, జీవిఎంసీ 97వ వార్డు ఉమ్మడి మహాకూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ థీమ్ పార్క్ నిర్మాణం పూర్తయితే చిన్నముసిడివాడ, శ్రమశక్తి నగర్ పరిసర ప్రాంతాలకు నాణ్యమైన వినోద వనరులు అందుబాటులోకి రాబోతున్నాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనిద్దీన్




పులివెందుల ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: పులివెందుల అర్బన్ పెద్దరంగాపురం ప్రాంతంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే%-%డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి గృహాలను పరిశీలించి, పరిసరాలలో దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలను తొలగించడం ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించారు. డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ మాట్లాడుతూ.... ప్రతి ఇంట్లో వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చని, ఇంటి లోపల మరియు బయట ఉపయోగించని కంటైనర్లలో, కూలర్‌లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ఖాజా మౌనిద్దీన్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలను రాత్రి సమయంలో దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శైలజ, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్స్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## 63 వ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం నేపథ్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన అడిషనల్ ఎస్.పి(ఏ.ఆర్) బి.రమణయ్య




కడప ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: హోమ్ గార్డ్స్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య సూచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు డిసెంబర్ 6 న 63 వ హోమ్ గార్డ్స్ వ్యవస్థాపక దినోత్సవం . నేపథ్యంలో శుక్రవారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య మాట్లాడుతూ.... హోలిస్టిక్ హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు డా.కృష్ణ చైతన్య (ఆర్థోపెడిక్ సర్జన్) డా. సౌజన్య సందా(గైనకాలజిస్ట్) తమ వంతు సామాజిక బాధ్యతగా హోమ్ గార్డ్స్ సిబ్బంది కి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. హోమ్ గార్డ్స్ సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చని, ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. హోమ్ గార్డ్స్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించే అవకాశం కల్పించినందుకు వైద్యులు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం ఇ.సి.జి,రక్త పరీక్షలు, బి.పి సమస్యలకు అత్యాధునిక పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు , పోలీస్ యూనిట్ డాక్టర్ డా.రేష్మ, ఆర్.ఐలు శ్రీశైల రెడ్డి, టైటస్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు

# భవన నిర్మాణం కోసం వైయస్ ప్రకాష్ రెడ్డి రూ. 50 వేలు విరాళం



పులివెందుల డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గాన స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త వైయస్ ప్రకాష్ రెడ్డి రాజును పిలిపించి 50వేల రూపాయలు విరాళం మొత్తాన్ని ఆయన నివాసం నందు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.... కోవిడ్ -19 విపత్తు లలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం చేసిన సేవలు, అలాగే అంధత్వ నివారణ కోసం కార్నియా సేకరణ (నేత్రదానం), విద్య, వైద్య, పర్యావరణ సంరక్షణ రంగాలలోనూ విశిష్ట సేవలకు,స్నేహిత అమృత హస్తం సేవల విస్తృతికి భవన సాముదాయం అవసరం ఎంతైనా ఉందని అందుకు నావంతు బాధ్యత గా ప్రస్తుతం ఈ విరాళం అందజేస్తున్నాను అని, భవిష్యత్ లో ఈ సంస్థ కి మరింత సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. భవన నిర్మాణం లో భాగస్వాములు వైయస్ ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ విద్యార్థులు

# క్రమశిక్షణ, దేశభక్తి-సమాజ సేవ భావాలను అలవర్చుకొని వాటి విలువలను పెంచాలి

## కార్పొరేటర్ మొల్లి హేమలత




ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: కూటమి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని శనివారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్ 5 వ వార్డు పరిధి రాజీవ్ గృహకల్ప, బోట్టవానిపాలెం,నగరం పాలెం, బోరవానిపాలెం తదితర మండల ప్రాథమిక పాఠశాలలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా,సందడి వాతావరణంలో జరిగింది. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాల ఉపాధ్యాయులను తల్లిదండ్రులను కలుపుతూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది చరిత్రలో ఏప్పుడు కనీ విని ఎరుగని గొప్ప ఆలోచన అని, కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం అని, అలాగే"ప్రతి విద్యార్థి పుస్తకాల జ్ఞానంతో పాటు దేశభక్తిని, సమాజం పట్ల గౌరవాన్ని, క్రమశిక్షణ మరియు నైతిక విలువలను అలవర్చుకోవాలనీ, ఈ విలువలు వారిని మెరుగైన పౌరులుగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా, విద్యార్థుల శిక్షణ, వారిలోని ప్రతిభాభివృద్ధి, పాఠశాలల్లో వసతుల మెరుగుదలపై తల్లిదండ్రులు సూచించిన అంశాలను ఉపాధ్యాయులు, అధికారులు పూర్తిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అకడమిక్ ప్రగతి, హాజరు, ప్రవర్తన, మరియు వివిధ కార్యక్రమాలలో వారి పాల్గొనడంపై ఉపాధ్యాయులు నివేదికలు సమర్పించారు. "విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దే ప్రక్రియలో తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయులు రెండు చక్రాల వంటివారనీ, వార్డు అభివృద్ధి మాత్రమే కాకుండా, విద్యా రంగం పురోగతిపై కూడా నేను ప్రత్యేక దృష్టి పెట్టుతున్నాననీ, అవసరమైన చోట మౌలిక సదుపాయాల బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాననీ అన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలు, ఆకర్షణీయమైన ప్రాజెక్ట్ ప్రదర్శనలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థుల వెలుగొందే భవిష్యత్తుకు ఇటువంటి సమావేశాలు మరింత ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు నాగోది సత్యనారాయణ, నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత, బోయి రమాదేవి, మాచర్ల నాగేశ్వరరావు, ఆదినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సచిపాలయ్య కార్యదర్శిలు, స్థానిక నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి చిరునామా గురుదేవ ట్రస్ట్







## హోం మంత్రి అనిత

## గురుదేవ ట్రస్ట్ సేవలు దేవాలయంతో సమానం

## ఆసుపత్రికి ఆరోగ్య శ్రీ హామీ

ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: గురుదేవ చారిటబుల్ ట్రస్ట్-డాక్టర్ విజయ శ్రీ ఉప్పలపాటి మెమోరీయల్ క్యాన్సర్ ఆసుపత్రి సేవలు అద్భుతమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కొనియాడారు.మానవత్వానికి, సేవకు మారుపేరుగా నిలిచిన ఈ ట్రస్ట్‌ను, ఆసుపత్రిని ఆమె దేవాలయంతో సమానమని అభివర్ణించారు. ఆసుపత్రికి ఆరోగ్య శ్రీ అనుమతి వచ్చేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, మంగళపాలెం గ్రామంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్ట్-డాక్టర్ విజయ శ్రీ ఉప్పలపాటి మెమోరీయల్ క్యాన్సర్ ఆసుపత్రిని శుక్రవారం హోం మంత్రి వంగలపూడి అనిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, ఐసీయూ, పలు వార్డులను ఆమె పరిశీలించారు. దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆమె దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మంచి కార్యక్రమంలో పాల్గొనడం, దేవాలయం లాంటి మంచి ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ ను అభినందించారు. "మానవత్వం చచ్చిపోతే ప్రపంచ మనుగడ ఉండదు. ట్రస్ట్ చైర్మన్ జగదీష్ దేవుడు పంపిన దూత" అని ఆమె పేర్కొన్నారు. శారీరిక వికలాంగులు వికలాంగులు కాదని, వారిని విభిన్న ప్రతిభావంతులుగా గుర్తించాలని స్పష్టం చేశారు. వారికి మానసిక స్థైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంతో విభిన్న ప్రతిభావంతుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని, రాజకీయ రంగంలో కూడా వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. జగదీష్ సేవలు మరింత విస్తరించాలని కోరారు. ఈ ఆసుపత్రికి ఆరోగ్య శ్రీ అనుమతి వచ్చేలా తన వంతు కృషి చేస్తానని మంత్రి అనిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకూమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి రత్నాజీ, విశాఖపట్నం డిప్యూటి మేయర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# "మన్యం జిల్లాలో మెగా పీటీఎం విద్యలో కొత్త యుగానికి శ్రీకారం"








ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సభకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హాజరయ్యారు.

**ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ**

సమాజం మనకు ఇచ్చిన ఋణాన్ని బడి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. "క్లాస్‌రూమ్ నుంచే దేశ భవిష్యత్తు మారుతుంది" అని నమ్మే వ్యక్తి సీఎం చంద్రబాబు అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, దీనికి అందరూ కలిసిపని చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యా విధానం మెరుగుపడటం అత్యంత కీలకం అని అన్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు కొత్త పాఠాలు "పేరెంట్-టీచర్ మీటింగ్ అంటే చిన్నప్పుడు భయం వేసేది" అంటూ లోకేష్ చిరునవ్వు చిందించారు. విద్యా విలువలను పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. తల్లికి చెప్పలేని పనిని చేయొద్దనే చాగంటి మాటలు ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. సమానతకు ప్రాధాన్యం పాతబొమ్మలకు వీడ్కోలు గతంలో పాఠ్యాంశాల్లో ఇంటి పనులు మహిళలే చేసేలా చిత్రాలు వుండేవని గుర్తు చేశారు. ఇప్పుడు మహిళలతో పాటు మగవారు కూడా ఇంటి పనులు చేస్తున్నట్లు చూపించే చిత్రాలను చేర్చినట్లు తెలిపారు. మహిళలను కించపరిచే పదాలను వాడే అలవాటుకు సమాజం ఫుల్ స్టాప్ పెట్టాలని పిలుపునిచ్చారు. నవీన సాంకేతికత ఆధునిక భారత విద్య వైపు అడుగులు క్లిక్కర్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని, పైలట్ ప్రాజెక్ట్‌గా భామిని మోడల్ స్కూల్ లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఫిన్లాండ్, ఇంగ్లాండ్ విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు టీచర్లు, విద్యార్థులను పంపనున్నట్లు పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రులు పిల్లల చదువు పురోగతిని నేరుగా తెలుసుకునే అవకాశం కల్పించినట్లు అన్నారు. ఆంధ్ర మోడల్ జాతీయ స్థాయికి దారి వచ్చే రెండు ఏళ్లలో ఆంధ్ర మోడల్ విద్యా విధానాన్ని దేశానికి పరిచయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు "దీనిని నెరవేర్చడం మా బాధ్యత... ఖచ్చితంగా చేస్తాం" అని హామీ ఇచ్చారు. సంయుక్త పని టీమ్ ఆంధ్ర ప్రదేశ్ "డిప్యూటీ సీఎం నా వెనుకుండి ఎల్లప్పుడూ సలహాలు ఇస్తారు" అని లోకేష్ చెప్పారు. పిల్లల భోజనం నుండి విద్యా సంస్కరణల వరకు విస్తృత చర్చలు జరుగుతున్నాయని వివరించారు. "సీఎం డిప్యూటీ సీఎం మేమంతా ఒకే టీమ్ లా పనిచేస్తున్నాం" అన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలకు గౌరవం ఇవ్వాలి**

"ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు వద్దు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి" అని కోరారు.

"మన మట్టిలో మాణిక్యాలు ఉన్నారు వారిని వెలికి తీయాలి" అని ప్రేరణనిచ్చారు.

# పంట బీమా రైతుకు ధీమా రబీ 2025- 26 కాలానికి పంటల బీమాకు దరఖాస్తు చేసుకోండి

## మండల వ్యవసాయ అధికారి రమేష్


ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రసన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

లింగాల డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: రబీ 2025- 26 కాలానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని పొందేందుకు రైతులు ప్రీమియం చెల్లించుకోవాలని మండల వ్యవసాయధికారి రమేష్ , ఇన్సూరెన్స్ ప్రతినిధి వల్లి ఇప్పట్ల రైతు సేవా కేంద్రలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ.... రైతులు మూడు రకాలుగా ఈ బీమా ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. బ్యాంకుల్లో రైతులు రుణం రెన్యువల్ ద్వారా చేసుకోవచ్చునన్నారు, కామన్ సర్వీసు సెంటర్ ద్వారా గాని లేదా రైతులు స్వయంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పోర్టల్లో నమోదు చేసుకోవచ్చునన్నారు. రైతులు ప్రీమియం చెల్లించేందుకు వెళ్లేటప్పుడు 1బీ, ఆధార్ కార్డు, బ్యాంకుఖాతా జీరాక్స్, మొబైల్ నెంబరు, కౌలు రైతు అయితే సీసీఆర్సీ కార్డు మరియు పంట ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు.

**పంటల వారీగా రైతులు చెలించవల్సిన భీమా ప్రీమియం వివరాలు :**

దిగుబడి ఆధారిత భీమా : రైతు వాటా ప్రతి ఎకరానికి రూ.లలో సెనగలు రూ.480,వరి రూ.630, జొన్న రూ.315, వేరుసెనగ రూ.480, మినుముకి రూ.285, పెసలు రూ.270, నువ్వులు కి రూ.180, ప్రొద్దుతిరుగుడు రూ. 300 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. పైన పేర్కొన్న విధంగా అన్ని పంటలకు ప్రీమియం డిసెంబర్ 15 వ తేదీలోపు, వరికి మాత్రం డిసెంబర్ 31 లోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు.

Aruna Bhumi Telugu Daily
అరుణభూమి
RNI APTEL/25/A1236
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 06-12-2025

# డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

**డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఆర్ఎస్ఎఫ్ విద్యార్థుల్లో, యువతలలో సమాజం పట్ల చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**ఆర్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ యువత డ్రగ్స్ సమాజం కోసం పాటుపడతాం పోస్టర్ ను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేస్తున్న రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం(ఆర్ఎస్ఎఫ్)యువతను చైతన్యం చేయడం అభినందనీయం -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ముద్రించిన ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరణ చేశారు.డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం లో యువత భాగస్వామ్యం కావాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం (ఆర్ఎస్ఎఫ్) యువతను చైతన్యం చేయడం అభినందనీయమని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కొనియాడారు.రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం(ఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. అంకన్న, ఆర్ఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నేటి ఆధునిక సమాజంలో అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువత నేడు మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారు. చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ ను ఇప్పటికైనా అరికట్టకపోతే యువత భవిష్యత్తు అంధకారం అవుతోంది. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి బానిసగా మార్చుకుంటుంది. డ్రగ్స్ కోసం అసాంఘిక, అరాచక, హింసాత్మక నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరు. స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి.. చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీసే అవకాశాలు కూడా ఎక్కువ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఏ పాపం ఎరుగని పసిపిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో డ్రగ్స్ వారికి చేరుతున్నది. ఇలా అలవాటు పడ్డ విద్యార్థులు, యువతలో అనేక మార్పులు వస్తున్నాయి తల్లిదండ్రులను గాని, పెద్దలను గాని, మహిళలను గాని గౌరవించే పరిస్థితి కరువైందన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడ్డం కారణంగా దొంగతనాలు అలవాటు పడడం డబ్బుల కోసం దాడులకు పాల్పడడం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారి తిరోగమన వైపు వైపు అడుగులు వేస్తున్నారు ఇది ప్రస్తుత సమాజానికి చాలా ప్రమాదకరంగా మారబోతుంది. మాదకద్రవ్యాల వాడకం కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం(ఆర్ఎస్ఎఫ్) గుర్తించి ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే నినాదంతో యువతను చైతన్యం అభినందనీయం అని మంత్రి అన్నారు. ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ....రాష్ట్రంలో గంజాయి తీవ్ర స్థాయిలో పెరిగిపోయిందన్నారు. కారణంగానే నెల్లూరులో డ్రగ్స్ కు వ్యతిరేకంగా చైతన్య పరుస్తున్న పెంచలయ్య ను డ్రగ్స్ ముఠా మర్డర్ చేయడం చూస్తుంటే గంజాయి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది అన్నారు.తక్షణమే రాష్ట్రంలో ఉన్న గంజాయి ముఠాలను అరెస్టు చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్త చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని వారు తెలిపారు.

# హైస్కూల్లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో కలసి ఆత్మీయ సమావేశం

**ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి**



ముద్దనూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ముద్దనూరు మండలంలోని రాజుగురువాయపల్లె గ్రామంలోఉన్న జిల్లా పరిషత్తు హైస్కూల్లో ఆత్మీయ తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు ( మేగా పేరెంట్స్%ఌ%టీచర్స్) సమావేశంను ఏర్పాటుచేసినట్లు ప్రధానోపాధ్యాయులు దస్తగిరి మరియు ప్రత్యేక అధికారి మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు మంచి మనస్సుతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించుట కొరకు మెగా పేరెంట్స్ మీటింగ్ ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో తమ పిల్లలు ఎలా చదువుతున్నారు ,ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు చర్చించుకొనుటకు మంచి అవకాశం అన్నారు.ప్రతి విద్యార్థి కి కార్పోరేట్ కంటే మంచి వసతులు కలిగి,మంచి వాతావరణం మరియు విశాలమైన భవనాలు సదుపాయాలు కలిగి విద్యను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు ప్రత్యేక అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదువుకోవాలి అన్నారు.అలా చదువుకున్నప్పుడే మంచి ఉన్నత శిఖరాలను చేరుకుంటారు అన్నారు.విద్య కంటే ముందు మంచి సంస్కారం,వినయ,విధేయతలు కలిగి ఉంటారో భవిష్యత్తులో వారే మంచి ఉన్నతస్థానాలకు చేరుకొని సమాజంలో గౌరవ ప్రతిష్టలు పొందుతారని తెలిపారు.ప్రతి విద్యార్థి సంస్కారముతో కూడిన విద్యను అభ్యసించాలి అన్నారు.గురువులను గౌరవించి వారి మాటలను ప్రతి విద్యార్థి శిరోధార్యంగా భావించాలి అని అన్నారు.జీవితంలో ప్రతి ఒక్కరు ఏ స్థానంలో ఉన్న,ఏ స్థాయికి ఎదిగిన అందుకు మూల కారణం గురువే ప్రధాన కారణం అన్నారు.కాబట్టి ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలి,పూజించాలి, అన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో నిత్య విద్యార్థే అన్నారు.ప్రభుత్వం మంచి విద్యను అందించేందుకు ఎన్నో పథకాలను పిల్లల దరికి చేరుస్తుంది అన్నారు.పిల్లలకు కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ బడులల్లో విద్యను అందిచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతా శివ రామిరెడ్డి మాట్లాడుతూ.... గ్రామంలో పెద్దలు అందరి సహకారంతో హైస్కూల్ ను అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు.అలాగే విద్యార్థులు చక్కగా చదువుకొని గురువులకు, తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తేవాలి అన్నారు.పాఠశాల అభివృద్ధి గురించి ఉపాధ్యాయుడు రవి శంకర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం స్కూల్లో 138 మంది విద్యార్థులు చదువుకొంటున్నారని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం లో 67 నుండి 138 మంది కి వచ్చేలా అందరూ కలిసి పని చేయడం వల్ల మంచి అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు.పిల్లల అభివృద్ధికి స్కూల్ ను అభివృద్ధి పథంలో నడిపేందుకు అందరి సహాయ సహకారాలు ఉండాలని అలాగే కొంతమంది విద్యార్థులు దూర ప్రాంతాలనుండి వచ్చేందుకు రవాణా సౌకర్యం సరిగా లేదు అని సంబంధిత ఉన్నతాధికారులు గాని లేదా ప్రజా ప్రతి నిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి రవాణా సౌకర్యం కల్పించేలా చూడాలని వినతి పత్రం ను భూపేష్ రెడ్డి కి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజుల రాజేశ్వరమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్, రాముడు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హొంగార్డుల సంక్షేమమే ముఖ్యం













**ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:హొంగార్డుల సంక్షేమమే ముఖ్యమని , ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. 63 వ హొంగార్డు రైజింగ్ డే సందర్భంగా భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమీలియో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ%శీ%లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. హొంగార్డు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మీడియాతో మాట్లాడుతూ... హొంగార్డులకు, హొంగార్డు కుటుంబాలకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో 10 మంది డాక్టర్లతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్ , గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈ సి జి, 2డి ఎకో కార్డియాలజీ, హిమో గ్లోబిన్ టెస్ట్ వంటి తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. వైద్యుల బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. కర్నూలు అమీలియో హాస్పిటల్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ... జబ్బులు ఏమైనా ఉంటే ఆరోగ్య భద్రత స్కీమ్ క్రింద వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. పంట పొలాలలో పని చేసే రైతులకు పురుగు కుట్టినప్పుడు జ్వరం ఎక్కువగా వస్తుందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అమీలియో హాస్పిటల్ వైద్యుల బృందాన్ని శాలువ, మెమెంటోలతో జిల్లా ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, హొంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , అమీలియో హాస్పిటల్ డాక్టర్లు, హొంగార్డు ఆర్ ఐ పోతలరాజు , జావేద్, నారాయణ, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా రెవరెండ్ డాక్టర్ విలియం ఆర్థర్ స్టాంటన్ 158 వ జన్మదిన వేడుకలు





కర్నూలు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: రెవరెండ్ డాక్టర్ విలియం ఆర్థర్ స్టాంటన్ 158 వ జన్మదిన వేడుకలను కర్నూలు స్టాంటన్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా చేయడం జరిగిందని రెవరెండ్ డాక్టర్, సీనియర్ పాస్టర్ గంటా కరుణ సాగర్ తెలిపారు. శుక్రవారం కర్నూల్ నగరంలోని నెహ్రూ నగర్ లో ఉన్న స్టాంటెన మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో రెవరెండ్ డాక్టర్ విలియం ఆర్థర్ స్టాంటన్ 158 వ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమానికి హాజరైన అతిథులు అందరికీ అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో సునీత కుమారి ,రాజశేఖర్, సరోజమ్మ, బేబీ రాణి, జ్యోతి స్వర్ణలత రమేష్, విశ్వనాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి




ఆస్పరి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి కి ఆస్పరి మండలం లో నిర్వహించిన గ్రీవెన్స్ ప్రజా సమస్య లో తంగర డోన గ్రామంలో ఉన్న సీసీ రోడ్లు డ్రైనేజీ బిటి రోడ్ సైడ్ వాల్ గ్రామం లో ఉన్న సమస్య ల గురించి తంగర డోన తెలుగుదేశం సీనియర్ నాయకులు జి కృష్ణ మూర్తి యాదవ్ బి శివప్ప కె. రంగముని అర్జీ ఇవ్వడం జరిగినది అలాగే గ్రామం నుండి 4కిలోమీటర్లు బిటి మెయిన్ రోడ్ అదేవిదంగా ఎంపీ యూ పి స్కూల్ నుండి మదమ్మా ఇంటివరకు సీసీ రోడ్డు బస్టాండ్ దగ్గర నుండి తుమ్మలా వంక వరకు సీసీ మరియు డ్రైనేజీ సచివాలయం నుండి శ్రీనివాస్ ఇంటి వరకు సిసి రోడ్డు కేటాయించాలని కోరడమైనది మరియు జనజీవని కింద ఇంటి ఇంటి కీ త్రాగు నీరు అందించాలని కోరడమైనది.

# ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు అవగాహన



ముద్దనూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ముద్దనూరు మండలం రాజుగురు వాయపల్లె గ్రామంలో ప్రధానమంత్రి పసల్ భీమా పథకం గురించి ఇన్సూరెన్సు కర పత్రాలను జమ్మలమడుగు నియోజకవర్గము టిడిపి ఇంచార్జ్ సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి చేతుల మీదుగా కర పత్రాలను రైతులకు అందించి పథకం గురించి అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.... రైతులు ప్రధానమంత్రి పసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. పంట భీమా చేసుకోవడం వలన పకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులు ఆర్థికంగా నష్టపోకుండా అటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరియు ఇన్సూరెన్సు కంపెనీ నుండి ప్రీమియం డబ్బులు లబ్ది పొందుతారని తెలిపారు.కావున రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే ఈ పథకం గురించి ప్రతి రైతు అవగాహన పొంది ప్రీమియం చెల్లించి రైతులు భీమా ఉండాలి అన్నారు.వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ....ప్రతి రైతుకు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి అవగాహన కల్పించి పంట సాగు చేసిన ప్రతి రైతు ప్రీమియం చెల్లించాలి అని కోరారు.ఈ నెల 15 వ తేదీ వరకు ప్రీమియంచెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అని అన్నారు.కావున పంట సాగు చేసిన ప్రతి రైతు నోటిఫైడ్ జాబితా లో చేరిన పంటలకు ఇన్సూరెన్సు చేసుకోవాలి అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి మండల నాయకుడు చింతా శివరామిరెడ్డి,ఆయా గ్రామాల నాయకులు జగ దీశ్వర రెడ్డి,వి.కేశవ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,శేఖర్ నాయుడు,పద్మ నాభరెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,బాబు రెడ్డి, ప్రసాద్ రెడ్డి,గోపాల్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,సుమంత్, రాఘవ రెడ్డి,మరియు ఆయా గ్రామాల రైతులు గ్రామ వి ఏ ఏ సందీప్, పకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ, సచివాలయ సిబ్బంది మస్తాన్ ,యాసిన్,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్








జీలుగుమిల్లి డిసెంబర్ 06 అరుణభూమి న్యూస్: లక్ష్మీపురం ఎంపీయుపీ స్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమన్వయం కీలకమని ప్రధానోపాధ్యాయులు మొడియం వెంకటేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉదయం తల్లిదండ్రుల కోసం కబడ్డీ, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి దర్భగూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూవిద్యార్థులు ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలంటే కృషి, పట్టుదల అవసరమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని అన్ని సబ్జెక్టుల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. టిడిపి సీనియర్ నాయకులు అక్కిశెట్టి బలరాం మాట్లాడుతూవిద్యార్థుల శారీరక%–%మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో దోహదపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విద్యా ప్రణాళిక విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎస్. భువనకుమారి, వైస్ చైర్మన్ కె. రామారావు, పి. వెంకటేశ్వరరావు, పి. కృష్ణ, ఎంపీటీసీ సున్నం సురేష్, డాక్టర్ బి. మణికంఠేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎవరికీ డబ్బు చెల్లించవద్దు

**మంత్రి అనగాని సత్యప్రసాద్**



రేపల్లె డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులకు, మిల్లర్లకు గానీ ఎవరికీ డబ్బు చెల్లించవద్దని మంత్రి అనగాని సత్యప్రసాద్ రైతులకు సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు. ఆ దిశగా ధాన్యం కొనుగోలుకు తగినన్ని కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి పార్టీల గ్రామ, మండల స్థాయి నాయకులు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు మోసపోకుండా చూడాలని అనగాని సత్యప్రసాద్ కోరారు. రైతుల నుంచి ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తున్నట్లు గుర్తిస్తే 87126 55890 (ఆర్డీఓ), 89856 49598 (మంత్రి అనగాని కార్యాలయం) నంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేయవలసిన ఫోన్ నంబర్లు: 87126 55890 (రెవెన్యూ డివిజనల్ అధికారి, రేపల్లె), 8985649598 (మంత్రి గారి కార్యాలయం, రేపల్లె)

# సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందాలి





రేపల్లె డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారని ఆర్డీఓ ఎన్ రామలక్ష్మి, మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ %–% టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేటేరులో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మహా సమావేశం



రేపల్లె డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:రేపల్లె మండలం పేటేరు గ్రామంలో ఎస్ పిబిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం మెగా టీచర్స్ పేరెంట్స్ అసోసియేషన్ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనను ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు తమ కళ్ళను కాపాడుకోవాలి





కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: జర్నలిస్టు లు తమ కళ్ళను కాపాడుకోవాలని, సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి నిల్వ చేయడానికి, ప్రదర్శించడానికి జర్నలిస్టులు కంప్యూటర్ల తో పనిచేయడం వల్ల కంటి చూపు ప్రమాదంలో పడకుండా సరిపడే కంటి అద్దాలను వాడాలని, కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి, వెంకటనారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం నందు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత, ఏపీ ఇంజనీరింగ్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన కమిటీ అద్దాలను సీనియర్ జర్నలిస్టు మీసాల రామస్వామి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అత్యధిక జర్నలిస్టు లు పేదరికంతోనే విధులు నిర్వహించడం జరుగుతుందని, పేద ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిలబడతానని చెప్పారు. సర్వేజనా సుఖినోభవంతు భారతీయ సంప్రదాయమని ఆ ఆలోచనతోనే గుడులకు ఇతర సేవా కార్యక్రమాలకు 15 లక్షలకు పైగా ఇచ్చానని ముందు ముందు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని కెవి సుబ్బారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో విప్లమాత్మకైనా మార్పులు






ఆస్పరి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో విప్లమాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక కస్తూరిబాయ్ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు ఆమెకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపాల్ స్మారోన్ స్మైలీ అధ్యక్షతన జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నంత స్థాయికి రావాలన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సాహం నింపి బాగా చదివించాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని వైకుంఠం జ్యోతి నిర్వహించారు. ఈ ప్రజా వేదికలో వివిధ గ్రామాల ప్రజలు వారి సమస్యలను పరిష్కరించాలని ఆమెకు విన్నుతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేష్, సొసైటీ చైర్మన్ రత్నమ్మ, సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుదర్శన్ ,సొసైటీ డైరెక్టర్లు మల్లికార్జున, సంజన్న, ఆలూరు బిజెపి ఇంచార్జ్ దుమ్మ వెంకటరాముడు, కురువ కార్పొరేషన్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, జనసేన మండల కన్వీనర్ అరవింద్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ వరదరాజులు, నర్సిరెడ్డి, వీరేష్, రాజ్ కుమార్ ,రాఘు యాదవ్, శ్రీనివాసులు, జీవన్ కుమార్, ఉచీరప్ప యాదవ్, సాలె సాబ్, కృష్ణమూర్తి, రవి రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ రహమతుల్లా, వెంకటేష్, ప్రభాకర్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, శివకుమార్, ఎంపీడీవో గీతావాణి, సీఐ గంగాధర్, ఎంఈఓలు తిరుమల రావు, రాజేంద్ర ప్రసాదు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ యాక్సిడెంట్ లో యువకుడు మృతి

ఆస్పరి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: మండల పరిధిలోనే తంగారాడోన గ్రామం పంచాయతీ తురువగాళ్లు గ్రామం నందు నివసిస్తున్న బోయ వెంకటేష్ (25) తనకు భార్య ఒక కొడుకు ఒక కూతురు కలదు తాను అవసర నిమిత్తం కొరకు ఆదోని వెళ్లడం జరిగింది తాను కార్యక్రమం ముగించుకొని తిరుగు ప్రయాణం నందు ఆస్పరి బైపాస్ రోడ్డు మిల్టన్ హై స్కూల్ దగ్గర ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియజేయడం జరిగింది వెంటనే ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించడం జరిగింది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

### మెగా పేరెంట్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య







పాములపాడు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: విద్యార్థులు ఇష్టంతో చదివి కష్టపడి క్రమశిక్షణలో ప్రయాణించి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగుగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 మాసాలు గడిచినప్పటికీ విద్యార్థుల కోసం మరియు పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి పాఠశాలల్లో ఉన్న 16,347 ఉపాధ్యాయ లను నియమించడం జరిగిందన్నారు తల్లికి వందనం పథకం ద్వారా చదువుతున్న ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు చొప్పున వారి తల్లి యొక్క అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు ఈ పాఠశాలను 1952 సంవత్సరంలో స్థాపించారని 1963 లో రిజిస్టర్ చేయించడం జరిగిందని దీనిని ఆళ్లగడ్డ నాగభూషణరావు ఉన్నత పాఠశాల అని పిలవాలని ఆయన సూచించారు తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన విద్యార్థులను ఏం హోంవర్క్ ఇచ్చారని ఎలా చదువుతున్నారని వారి ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందన్నారు రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మహిళలకు అన్ని రకాల సమాన అవకాశాలు ముందుగా కల్పించడం జరిగిందన్నారు అనంతరం టిడిపి సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నేను ఈ పాఠశాలలో చదువుకున్నానని చిన్ననాటి నుండే విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని మంచి క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను చేరుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు విద్యార్థులు మంచి ప్రవర్తతో మెలిగి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్ హెచ్ఎం శ్రీధర్ రెడ్డి సొసైటీ చైర్మన్ రాయపాటి గోవిందు జనార్దన్ రెడ్డి బండ్లమూరి వెంకటేశ్వరరావు నబి రసూల్ మల్లికార్జున ఉపాధ్యాయులు పిడి రాజశేఖర్ ఖాజా హుస్సేన్ హైమావతి స్వామి శేఖర్ రవీంద్రనాయుడు రామకృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామ బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్

### చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ



పాములపాడు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి రొక్కం సుకుమార్ కి సంబంధించి మంజూరైన 40,000/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు ను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ల చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోలో పల్లె.వినయ్ కుమార్, గాండ్ల.సుబ్బారావు, భాస్కర్, చిన్న హుస్సేనయ్య, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, గ్రామ రుద్రవరం గ్రామ సర్పంచ్ వి.రామస్వామి, టిడిపి మండల నాయకులు చెల్లె. హరినాధ రెడ్డి, బండ్లమూరి.వెంకటేశ్వరరావు, తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## "మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ యువర్ రైట్)" నిర్వీర్య ఖాతాలు క్లెయిమ్ చేయని డిపాజిట్ల సెటిల్మెంట్ పై జాతీయ అవగాహన కార్యక్రమం

కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5అరుణభూమి న్యూస్:(అక్టోబర్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వివిధ సంస్థలలోగల క్లెయిమ్ చేయని నిర్వీర్య ఖాతాలు పై 3 నెలలపాటు నిర్వహించే జాతీయ ప్రచార కార్యక్రమాన్ని ఒ సి టి -4న కేంద్ర ఆర్థిక–కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గుజరాత్లోని గాంధీనగర్లో ప్రారంభించారు. 'మీ సొమ్ము–మీ హక్కు' (ఆప్ కీ పుంజీ–ఆప్ కా అధికార్) నినాదంతో అక్టోబరు నుంచి డిసెంబరు వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. భారత రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ), బీమా నియంత్రణ–అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్డీఏఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), మదుపుదారుల అవగాహన–రక్షణ నిధి ప్రాధికార సంస్థ (ఐఈపీఎఫ్ఏ) ల సమన్వయంతో ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డి ఎఫ్ ఎస్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా "మీ డబ్బు %–% మీ హక్కు (యువర్ మనీ %–% యువర్ రైట్)" పేరుతో అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 వరకు మూడు నెలల పాటు భారీ స్థాయిలో అవగాహన కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యందేశవ్యాప్తంగా ఉన్న నిర్వీర్య ఖాతాలు (ఇనొపరేటివ్ అకౌంట్స్), క్లెయిమ్ చేయని డిపాజిట్లు, ఇన్సూరెన్స్ క్లెయిమ్లు, షేర్లు/మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, పెన్షన్ మొత్తాలు, ఇన్వెస్టర్ రిఫండ్లు వంటి ఆర్థిక ఆస్తులను నిజమైన హక్కుదారులకు తిరిగి అందించడం. ఈ జాతీయ కార్యక్రమాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ), సెబీ, ఐఆర్డిఏఐ, పిఎఫ్ఆర్డిఏ, ఐ ఈ ఎఫ్ వంటి దేశంలోని ప్రధాన ఆర్థిక నియంత్రణ సంస్థలు కలిసి అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం అక్టోబర్ 31, 2025 నాటికి గరిష్టంగా క్లెయిమ్లు సెటిల్ చేయడం, డిసెంబర్ 31, 2025 నాటికి అన్ని మిగిలిన క్లెయిమ్లను పూర్తిగా పరిష్కరించడం. ప్రజల్లో అవగాహన లేమితోపాటు పాత ఖాతాల వివరాలు తెలియక ప్రజలు వాటిపై తమ హక్కును కోరని కారణంగా బీమా పాలసీలు, బ్యాంకు డిపాజిట్లు, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్ ఆదాయం వంటి ఆర్థిక ఆస్తులు తరచూ ఆయా సంస్థల ఖాతాల్లో పేరుకుపోతుంటాయి. ఈ నేపథ్యంలో అటువంటి ఆస్తులపై హక్కు పొందడం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అటువంటి ఆస్తుల శోధన, రికార్డుల నవీకరణ సహా వాటిపై హక్కు కోరే విధానాలను అధికారులు ఎక్కడికక్కడ ప్రజలకు వివరిస్తారు. ఈ కార్యక్రమంతోపాటు డిజిటల్ ఉపకరణాలు, వాటి వినియోగ విధానంపై ప్రదర్శనలు కూడా నిర్వహిస్తారు. దేశ ప్రజలు ఆదా చేసిన ప్రతి రూపాయి వాస్తవ ఖాతాదారులకు లేదా వారి చట్టబద్ధ వారసులు, నామినీలకు దక్కేవిధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తోంది. దీనికి అనుగుణంగా ప్రారంభిస్తున్న ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ద్వారా అవగాహన పెరుగుతుంది. దీంతోపాటు ఇంటింటా ఆర్థిక సార్వజనీనత బలోపేతానికీ ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. హక్కు కోరే ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేవిధంగా ప్రామాణిక నిర్వహణ విధానాలను రూపొందించారు. ఈ మేరకు సంబంధిత నిధి నియంత్రణ సంస్థలు సందేహాలు–సమాధానాల (ఎఫ్ఏక్యూ)ను కూడా రూపొందించాయి. వీటి ద్వారా హక్కుదారుల గుర్తింపు, అభ్యర్థన విధానం తదితరాలపై విస్పష్ట సమాచారం లభిస్తుంది. "మీ డబ్బు - మీ హక్కు (యువర్ మనీ %–% యువర్ రైట్)" కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన డిఈఏఎఫ్ ఫండ్ ద్వారా బ్యాంక్ డిపాజిట్ల క్లెయిమ్లు, ఆర్బీఐ 2014లో ఏర్పాటు చేసిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ (డిఈఏ) ఫండ్ లో 10 సంవత్సరాలకుపైగా నిర్వీర్యంగా ఉన్న లేదా క్లెయిమ్ చేయని సేవింగ్స్/కరెంట్ ఖాతాలు, ఎఫ్డి స్, ఆర్డి స్ మరియు ఇతర డిపాజిట్ల మొత్తాలు నిల్వ చేయబడతాయి. ఖాతాదారులు లేదా వారి చట్టబద్ధ వారసులు "మీ డబ్బు %–% మీ హక్కు" కింద తమ బ్యాంక్కు దరఖాస్తు చేసి, అవసరమైన కె వై సి/ఒవిడి పత్రాలు సమర్పించడం ద్వారా ఈ మొత్తాలను తిరిగి పొందవచ్చు. ఆన్లైన్ ద్వారా క్లెయిమ్ చేయని ఆస్తుల వివరాలు తెలుసుకునే సౌకర్యాలు ప్రభుత్వం "మీ డబ్బు %–% మీ హక్కు" కార్యక్రమం కింద ప్రజలు తమకు సంబంధించిన ఆర్థిక ఆస్తులు నిల్వ ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్రింది ప్రత్యేక పోర్టల్స్ అందుబాటులో ఉంచింది.

1. బ్యాంక్ డిపాజిట్లు - ఆర్బిఐ యు డి జి ఏ ఎం పోర్టల్

యు డి జి ఏ ఎం(అన్ క్లెయిమ్డ్ డిపోసిట్స్ - గేటెవే టూ ఆక్సిస్ ఇన్ఫర్మేషన్):

ఎచ్ టి టి పి ఎస్://ఉదగాం.ఆర్బిఐ ఆర్గనైజషన్.ఇన్ దేశంలోని అనేక బ్యాంకుల్లో ఉన్న క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఒకే వేదికపై చెక్ చేసుకునే అవకాశం.

2. షేర్లు/మ్యూచువల్ ఫండ్లు %–% ఎస్ఇబిఐ

ఎచ్టిటిపిఎస్://ఇన్వెస్టర్.సెబీ.గవర్నమెంట్.ఇన్ : క్లెయిమ్ చేయని షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్ల వివరాలు.

3. ఇన్సూరెన్స్ క్లెయిమ్లు %–% ఐఆర్డిఏఐ బీమా భరోసా

ఎచ్టిటిపిఎస్://బీమభరోసా. ఐఆర్డిఏఐ గవర్నమెంట్.ఇన్: ? లబ్ధిదారులు క్లెయిమ్ చేయని ఇన్సూరెన్స్ పాలసీలను ట్రాక్ చేసుకునే సౌకర్యం. 4. పెన్షన్ ఖాతాలు పిఎఫ్ఆర్డిఏ

ఎచ్టిటిపి స్://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.పి ఎఫ్ ఆర్ డి ఏ.ఒరిజినల్.ఇన్ ? ఎన్పిఎస్/పెన్షన్ స్కీమ్లలో పెండింగ్లో ఉన్న మొత్తాల వివరాలు. 5. ఇన్వెస్టర్ రిఫండ్లు/షేర్లు ఐఈపిఎఫ్

ఎచ్ టిటిపి స్://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.ఐఈపిఎఫ్. గవర్నమెంట్. ఇన్ ? కంపెనీల ద్వారా క్లెయిమ్ చేయని షేర్లు, డివిడెండ్లు, బోనస్/రైట్స్ షేర్ల రిఫండ్ ప్రక్రియ. "మీ డబ్బు మీ హక్కు" ప్రజలకు విజ్ఞప్తి.ప్రజలు తమ పేరుమీద, లేదా తమ తల్లిదండ్రులు/సంబంధీకులు పేరుమీద ఉండే క్రింది ఆస్తులను తప్పనిసరిగా పరిశీలించాలనీ విజ్ఞప్తి చేస్తున్నాము: సంవత్సరాలుగా




నిర్వీర్యంగా ఉన్న బ్యాంక్ ఖాతాలు. పాత ఎఫ్ డి స్/ఆర్డి స్ క్లెయిమ్ చేయని ఇన్సూరెన్స్ పాలసీల క్లెయిమ్ చేయని డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు. పెన్షన్ ఫండ్ క్లెయిమ్లు ఐఈపిఎఫ్ కు బదిలీ అయిన షేర్లు/మొత్తాలు "మీ డబ్బు మీ హక్కు" కార్యక్రమం ద్వారా మీకు చెందాల్సిన ప్రతి రూపాయి మీకు చేరేలా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. బ్యాంకర్లు మరియు ఆర్థిక సంస్థలకు సూచనలు. జిల్లాలోని అన్ని బ్యాంక్ బ్రాంచ్లు, సిఎస్పి లు, బిసి లు మరియు ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్లు: గ్రామాలు, వార్డులు, శాఖల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. యుడిజిఏఎం ఇతర పోర్టల్స్ వినియోగంపై ప్రజలకు వివరాలు ఇవ్వాలి. క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేయాలి. ప్రతి కస్టమర్కు: "మీ డబ్బు మీ హక్కు (యువర్ మనీ యువర్ రైట్)" సందేశాన్ని చేరవేయాలి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి "మీ డబ్బు%–%మీ హక్కు" పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్, "మీ డబ్బు %–% మీ హక్కు" కార్యక్రమం ప్రతి పౌరుడికి తమ హక్కులను తిరిగి అందించడానికి ప్రభుత్వం చేపట్టిన అత్యంత కీలకమైన ప్రజా ప్రయోజన చర్య అని,. సరైన ధృవపత్రాలు సమర్పించి బ్యాంకుల్లో నిరుపయోగంగా ఉన్న అన్ క్లెయిమ్డ్ అకౌంట్స్ లోని మొత్తాలను రిజర్వ్ బ్యాంక్ నుండి తిరిగి పొందుకోవచ్చని తెలిపారు. బ్యాంకు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ హక్కు అయిన డబ్బును తిరిగి పొందాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్రరావు మట్లాడుతూ సెప్టెంబర్ 30, 2025 నాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 1,20,46,304 ఖాతాల్లో రూ. 2,197.83 కోట్లు ఉంది అన్ క్లెయిమ్డ్ అమౌంట్ రిజర్వ్ బ్యాంకు వద్ద నిల్వవుంచబడినట్టు తెలియజేశారు. అందులో కర్నూలు జిల్లాకే సంబంధించి 3,76,182 ఖాతాల్లో రూ. 85.53 కోట్లు అన్ క్లెయిమ్డ్ అమౌంట్ రూపంలో రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో వెంకటనారాయణమ్మ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా అధికారి పాండే, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ జిల్లా అధికారి జాబియుల్లా ఖాన్, కెనరా బ్యాంక్ జిల్లా అధికారి సురేష్, కాపరేటివ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సంధ్య , గ్రీష్మ , సిఎఫ్ఎల్ కౌన్సిలర్ నబీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం పుస్తకాల గది కాదు మనిషికి వెలుగునిచ్చే ద్వీప స్తంభం



### బి.రామదుర్గం గ్రామంలో నూతన గ్రంథాలయం ప్రారంభోత్సవం








డోన్ ప్రతినిధి డిసెంబర్ 5అరుణభూమి న్యూస్: డోన్ మండలం బి.రామదుర్గం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగన్న, ప్రత్యేక ఆహ్వాన అతిథులు అభయ్ గార్గ్,కలపల విజయ్ కుమార్,హోప్ లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హిమల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శుక్రవారం నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ నేడు బి రామదుర్గం గ్రామంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని నేటి యుగంలో కంప్యూటర్ యూట్యూబ్ ఇలా పలు రకాల ద్వారా ప్రతి ఒక్కరు జ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నం అనుకుంటున్నారని కానీ వీటిలో ప్రచురితమయ్యే ప్రతిదీ పుస్తకాల ద్వారానే ప్రచూరిత్యం అవుతున్నాయని ప్రతి ఒక్కరు గమనించాలని పట్టణాల మాదిరిగానే గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలంటే జ్ఞానం ఒక్కటే సరిపోదని చదువు కూడా ఎంతో అవసరమని అందులో భాగంగా నేడు ఈ గ్రామంలో గ్రంథాలయాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామని గ్రామాలలో చదువుకుంటున్న ప్రతి ఒక్కరు వారి చదువుకు సంబంధించిన ఇతర కాంపిటీషన్ ఎగ్జామ్స్కు సంబంధించిన ఉద్యోగాల పరీక్షలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశం ఈ గ్రంథాలయంలో దొరుకుతుందని దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని భవిష్యత్తులో గ్రామానికి తమ కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం పొందాలని "గ్రంథాలయం అనేది పుస్తకాల గది మాత్రమే కాదు ప్రతి మనిషి ఆలోచనలకు వెలుగు నిచ్చే దీపస్తంభం అని చదువుతోనే వ్యక్తి సమాజంలో తన ఆలోచనలతో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,డోన్ పట్టణ ప్రముఖ డాక్టర్ సుంకన్న,ఎంఈఓ ప్రభాకర్,ఎద్దు పెంట మాజీ సర్పంచ్ సిపిఐ డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ కె రామాంజనేయులు,వైస్ సర్పంచ్ సుంకన్న,ఎక్స్ వీఆర్వో పెద్ద పుల్లారెడ్డి,హెడ్మాస్టర్ ఇంతియాజ్,డోన్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయరాముడు,స్థల దాతలు గిడ్డారెడ్డి,భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి గ్రామ పెద్దలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డోన్ పట్టణం లో గర్ల్స్ జడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి












డోన్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: డోన్ పట్టణంలో గర్ల్స్ హైస్కూల్ జడ్పీ హెచ్ ఎస్ హై స్కూల్ నందు మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ 3.0 సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు స్కూల్ కి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరడంతో టాయిలెట్స్ ఏర్పాటుకు చేసేందుకు పరిష్కార దిశగా తీసుకెళ్తామని అన్నారు.ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ....తమ పిల్లలు విద్యా పరంగా ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారు సమాజ అంశాలపై అంశాలపై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తల్లిదండ్రులు తెలుసుకొని ఎందుకు విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారు పరస్పరం తెలుసుకొనేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అదేవిధంగా రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు స్కూల్లో మొదటి బహుమతి రూ:25, వేల రూపాయలు రెండవ బహుమతి రూ:15,వేల రూపాయలు మూడవ బహుమతి రూ :10,వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా జడ్పీ హైస్కూల్ తరఫున జాతీయ రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజా వైద్యశాల బేస్త మల్లికార్జున పలువురు ముఖ్య నాయకులు ఉన్నతాధికారులు పేరెంట్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

Aruna Bhumi Telugu Daily
అరుణభూమి
ఎడిటర్: ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL/25/A1236



# ప్రభుత్వ విద్య బలోపేతం తెలుగుదేశంతోనే సాధ్యం

## ఎమ్మెల్యే బివి



ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:ప్రభుత్వ విద్య తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరులోని గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ , గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లలో నిర్వహించిన మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారు బాధ్యతగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు. డిజిటల్ టెక్నాలజీని చదువుల కోసం మాత్రమేవినియోగించటానికి సూచిస్తూ దారితప్పించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు పుస్తకాలు, బ్యాగులు, షూస్, యూనిఫార్ములు మరియు డొక్కా సీతమ్మ భోజన పథకం ద్వారా పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువులు ఉపాధ్యాయులే అయినందున వారి సేవలను ఆయనప్రశంసించారు.తరువాత చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, ఎన్ సి సి సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు రాబోయే పరీక్షల్లో పూర్తిస్థాయిలో ప్రయత్నించి ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. తరువాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# మాతృకళాశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి




## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 'కళావేదిక' అంకితం

## ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా 3.0)

## భవిష్యత్తులోనూ కళాశాల అభివృద్ధికి సహకరిస్తా

## డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు



ఎమ్మిగనూరు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:పట్టణంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో 'తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా 3.0)' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం ఆయన్ను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు తన సొంత ఖర్చులతో కళాశాల విద్యార్థుల కోసం నిర్మించిన నూతన 'కళావేదిక'ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇదే కళాశాలలో తాను విద్యనభ్యసించానని, పూర్వ విద్యార్థిగా ఈరోజు ఈ వేదికను నిర్మించి కళాశాలకు అందించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా కళాశాలకు ఏదైనా చేయాలన్న కోరిక నేటితో నెరవేరిందన్నారు. విద్యా రంగానికి, విద్యార్థుల సౌకర్యార్థంభవిష్యత్తులోనూ కళాశాలకు ఏ అవసరమొచ్చినా తన వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. అలాగే ఇంకొక పూర్వ విద్యార్థి కామాలే గణేష్ గారు వాటర్ ట్యాంక్ ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు ఎల్లప్ప రమేష్ శ్రీనివాసులు రుక్మాన్ రంగస్వామి లక్ష్మన్న బజారి షఫీ రాజశేఖర్ తదితర అధ్యాపక బృందం మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ బృందం పాల్గొనడం జరిగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 7న ఏయూ సిఈ పూర్వవిద్యార్థుల సమావేశం

## రూ 4.5 కోట్లతో హాస్టల్ నిర్మించి అందించిన పూర్వ విద్యార్థులు




ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం తమ 11వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని డిశంబరు 7 వ తేదీన డా? వై.వి.ఎస్.మూర్తి ఆడిటోరియంలో ఉదయం గం. 9.00 ని? లకు నిర్వహిస్తున్నట్లు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఐ.వి.ఎన్.ఎస్.కె విశ్వనాథ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం సంఘం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి విశిష్ట అతిధి గా, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ గౌరవ అతిథిగా హాజరవుతారు. ఈ కళాశాల లో మొట్టమొదటి బ్యాచ్ 1959 వ సంవత్సరం విద్యార్థులు మెదలుకొని నూతనంగా పట్టభద్రులైన పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఇంజినీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది కూడా అధిక సంఖ్య లో పాల్గొంటారు. పూర్వవిద్యార్థులు తమ ప్రయాణాన్ని, ప్రగతిని, అనుభవాలను, అనుభూతులను ఈ సందర్భంగా పంచుకుంటారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు నగదు పురస్కారం వారి తల్లిదండ్రులకు సత్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశం అనంతరం పూర్వ విద్యార్థుల సంఘంచే నిర్మింపబడిన సర్ ఎం.విశ్వేశ్వరయ్య హాస్టక్ బ్లాక్‌ను ఆసక్తి గల సభ్యులు సందర్శిస్తారు. ఈ హాస్టల్ భవనాన్ని రూ 4.5 కోట్ల వ్యయంతో పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు స్వయంగా నిర్మించి వర్సిటీకి బహూకరించడం జరిగింది. ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్న పూర్వవిద్యార్థులంతా అందించిన విరాళాలతో ఈ హాస్టల్ భవన సముదాయం నిర్మాణం జరిపాము. విశాఖ నగరం పరిసర ప్రాంతాలలో ఉన్న పూర్వవిద్యార్థులంతా ఈ నెల 7వ తేదీ ఆదివారం జరిగే పూర్వ విద్యార్థుల సమావేశానికి హాజరు కావాలని పూర్వవిద్యార్థుల సంఘం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నాము. శతాబ్ధి వేడుకలు జరుపుకుంటున్న తరుణంగా ఈ సమావేశం ఒక మధుర అనుభూతిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఆచార్య కె.రాంబాబు, కోశాధికారి బి.భాస్కర రావు, ఉపాధ్యక్షులు ఎం.జి మాధవ బాబు, సీనియర్ సభ్యులు వి.ఆర్ రావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో ఇండియా-సౌతాఫ్రికా వన్డే మ్యాచ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

## ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్

## వైజాగ్ స్టేడియంలో థర్డ్ వన్డే మ్యచ్ ఏర్పాట్ల ను పరిశీలించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్





ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య వైజాగ్ ఏసీఏ%-%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం జరగబోయే మూడో వన్డే కు అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పూర్తి చేయటం జరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ అన్నారు. శనివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్ కి సంబంధించిన ఏర్పాట్లును ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, వైస్ ప్రెసిడెంట్ , ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రే, ఏసీఏ సి.ఎ.వో జై కిషన్ లతో శుక్రవారం సాయంత్రం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. స్టేడియం మొత్తం తిరిగి ఏర్పాట్లు ను స్వయంగా సమీక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకోవటంతో పాటు తగు సూచనలు, సలహాలు అందించారు. స్టేడియం లోపల, వెలుపల ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రేక్షకులకు అవసరమైన తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలతోపాటు అగ్నిమాపక భద్రత వంటి కనీస వసతులు సరిగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీలు, ప్రముఖుల రాకపోకలు, వారి భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. మ్యాచ్ నిర్వహణలో పాల్గొనే ఏసీఏ సిబ్బంది, ఇతర ఏజెన్సీలు , పోలీసు యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత విశాఖపట్నంలో జరగనున్న క్రికెట్ మ్యాచ్‌ను విజయవంతంగా, ఒక పండగ వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. . ఈ సమగ్ర ఏర్పాట్లు మ్యాచ్‌ను చూసేందుకు వచ్చే వేలాది మంది క్రీడాభిమానులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన అనుభవాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం

# వేగం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం



ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె రాజు ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ కె.కె రాజు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు అపూర్వమైన మద్దతు తెలిపారు. అన్ని వార్డుల నుంచి సేకరించిన సంతకాలను ఈ నెల 9వ తేదీకి నియోజకవర్గ కేంద్రాలకు పంపాలని, అనంతరం నియోజకవర్గాల నుంచి వచ్చిన సంతకాలను 10వ తేదీకి జిల్లా కేంద్రాలకు పంపించాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 13న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఒకేసారి సంతకాలను రాష్ట్ర కేంద్ర కార్యాలయానికి చేరవేయనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం జెండాఆవిష్కరణ చేసి నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, నియోజక పరిశీలకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, కేంద్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు కోలా గురువులు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గోలగాని హరివేంకట కుమారి, బాణాల శ్రీనివాసరావు, డా. జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్, పోతిన హనుమంతరావు, రాష్ట్ర అధికారిక ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తాడి జగన్నాథ రెడ్డి, గుడ్ల వెంకటరమణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే దుప్పలపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు బొల్లావరపు జాన్ వెస్లీ, పెర్ల విజయ్ చందర్, చెన్న జానికి రామ్, ద్రోణం రాజు వాత్సవ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బోని బంగారు నాయుడు, నడింపల్లి కృష్ణరాజు, కోమటి శ్రీనివాసరావు, పిల్ల కన్నబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్రావు, శ్యామ్ కుమార్ రెడ్డి, జిల్లా కోశాధికారి అనిల్ కుమార్ రాజు, జిల్లా ప్రతినిధులు పల్లా దుర్గారావు, దొడ్డి రామనాథ్, మల్లేశ్వరి, కృష్ణ (ఆల్ఫా కృష్ణ) పాల్గొన్నారు. జోనల్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు అంబటి నాగ వినాయక శైలేష్, ముట్టి సునీల్ కుమార్, ఉరుకుటి రామచంద్రరావు, రమణి కుమారి, బోని శివరామకృష్ణ, బర్కత్ అలీ, కటికల కల్పన, సేనాపతి అప్పారావు, రాయపురెడ్డి అనిల్‌కుమార్, కర్రి రామరెడ్డి, శ్రీదేవి వర్మ, మారుతి ప్రసాద్, ప్రసాద్ రావు, దేవరకొండ మార్కండేయులు, బొండ ఉమా మహేశ్వరరావు, జీలకర్ర నాగేంద్ర, చిక్కల సత్యనారాయణ, మెరువు గణేష్ తదితరులు హాజరయ్యారు. సంతకాల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమన్వయం చేసి ప్రజా స్వరం ప్రభుత్వానికి వినిపించేందుకు పార్టీ నేతలు కట్టుదిట్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు.

# రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు



కోడుమూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: రోడ్లపై ప్రయాణిస్తున్న ఏ వాహనదారుడైన ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నడుచుకోవాల్సిందేనని కోడుమూరు ఎస్సై డి వై స్వామి తెలియజేశారు. శుక్రవారం నాడు కోడుమూరు పట్టణంలో సాయంకాలం కర్నూలు - బళ్లారి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో పలువురు వాహనదారులకు ,హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపిన వ్యక్తులకు మరియు మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురు వాహనదారులకు జరిమానా విధించారు. బైక్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ వాడాల్సిందేనని, మద్యం తాగి అస్సలు వాహనాలు నడపకూడదని లేకపోతే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు కోడుమూరు పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై మణికంఠ , ఏఎస్ఐ నాయక్, మరియు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయ సూర్య





పాములపాడు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయం దగ్గర శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు గ్రామాలలో ఎక్కువగా రెవెన్యూ భూ సమస్యలు ఉన్నాయని అధికారులు వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వరరావు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సోమన్న మార్కెఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇబ్బందుల్లో ఉన్న రైతులను వెంటనే ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించడం జరిగింది బి సి ఎస్ సి ఎస్ టి కాలనీలలో త్రాగునీటి పారిశుద్ధ్యం విధి దీపాలు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్రమ్మ ఏవో మహేశ్వరరెడ్డి ఎస్సై సురేష్ బాబు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు

**సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును ఎమ్మెల్యే గీత జయసూర్య పంపిణీ చేశారు మండలంలోని వానాల గ్రామానికి చెందిన శమంతకమణి కి 42378 చెక్కును వేంపెంట గ్రామానికి చెందిన రొక్కం సుకుమార్ 40000 చెక్కును అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ హరినాద్ రెడ్డి నబిరసూల్ మల్లికార్జున లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# 56వార్డ్ ఆర్.పి.పేట జీవీఎంసీ హై స్కూల్ తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో గణబాబు

## విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రులు ది కీలకపాత్ర

## ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





ఉత్తరాంధ్ర ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిలో తల్లితండ్రుల పాత్ర చాలా కీలకమని ప్రభుత్వ విప్.. పశ్చిమ ఎమ్మెల్యే పి గణబాబు పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శు క్రవారం మెగా పేరెంట్స్ మీటింగులు జరుగుతున్న నేపథ్యంలో జీవీఎంసీ ఆర్పి పేట ఉన్నత పాఠశాలలో వేడుకలకు గణబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మౌలిక వసతులు కల్పన, సాంకేతికతతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో కల్పించడం జరిగిందన్నారు.. ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు తదితర వాటిని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.. అనంతరం గణబాబు పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ ప్రదర్శనను తిలకించి హర్షం వ్యక్తం చేశారు, అనంతరం విద్యార్థులు, పేరెంట్స్, ఉపాధ్యాయులతో పాటు కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని వారితో పాటు భోజనం చేశారు ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) డి.దివాకర్, హెచ్ఎం రాజ్యలక్ష్మి తో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతరులు పాల్గొన్నారు.

# మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో మంచినీటి బావులలో క్లోరినేషన్ కార్యక్రమం

## హెల్త్ అసిస్టెంట్ మురళీధర్, గ్రామ సెక్రెటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహణ



మాచర్ల ప్రతినిధి డిసెంబర్ 05 అరుణభూమి న్యూస్:: మాచర్ల మలేరియా సబ్ యూనిట్ పరిధిలో ఉన్న గ్రామాలైన కంభంపాడు గ్రామంలో, మలేరియా హెల్త్ అసిస్టెంట్ డి. మురళీధర్, గ్రామ సెక్రెటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో, మంచినీటి బావులు మరియు వాడుకునే బావుల్లో క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ ద్వారా వచ్చు వ్యాధులైన, టైఫాయిడ్, డయేరియా, డీసెంట్రి వంటి వ్యాధులు కలుషితమైన నీరు తాగటం వల్ల వ్యాధులు వస్తాయని, వాటిని కంట్రోల్ చేయడానికి బావుల్లో క్లోరినేషన్ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సురేష్ బాబు మాట్లాడుతూ, బావుల్లో చెత్తాచెదారం పడకుండా చూసుకోవాలని, వాడని బావుల్లో దోమలుపెరుగుతాయని, బావులు ఎప్పుడు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ సత్యానందం, వెలనాటి నరసింహారావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి రాజీలేని సంక్షేమం..!

## కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..!

## పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి...!






దుర్గి డిసెంబర్ 05 అరుణభూమి న్యూస్:కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా బలోపేతానికి రాజీలేని సంక్షేమం అమలౌతుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ని ఉపాధ్యాయులు, విద్యార్థులు సాదరంగా ఆహ్వానించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.., పిల్లల చదువుల పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో బాధ్యతారాహిత్యం తగదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. చరిత్ర చాటి చెప్పేలా దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. పాఠశాలల మౌలిక వసతులకు గతంలో ఎన్నడూలేని విధంగా నిధులు కేటాయించి, మౌలిక వసతులను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. నైతిక విలువలతో విద్యార్థులు విద్యలో ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల బాటలు వేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
శనివారం 06-12-2025

# ప్రాంతాలాభివృద్ధితోనే ప్రగతి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





దుర్గి డిసెంబర్ 05 అరుణభూమి న్యూస్: ప్రాంతాల అభివృద్ధితోనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రూ. 70 లక్షలు విలువ చేసే సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమతాటిపై ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాటుపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొందిమడుగులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పీస్ మీటింగ్ కార్యక్రమం





తుగ్గలి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని విద్యార్థుల ప్రామాణికాలు విద్యార్థులు నైపుణ్యత పాఠశాల అభివృద్ధి నాణ్యమైన మధ్యాహ్న భోజనం తదితరు అంశాలపై విద్యార్థులు తల్లిదండ్రులతో మరియు ఉపాధ్యాయులుతో గ్రామ ప్రజలు తో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల హెచ్ఎం అయ్యా స్వామి ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు రాజేషు, నాగార్జున,గురుస్వామి, రమేష్, ప్రశ్న లక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ షేక్షావల్లి, లక్ష్మణస్వామి, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు వేగవంతం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ట్రాఫిక్ ఇబ్బందులను తొలగింపునకు ప్రత్యేక దృష్టి





కర్నూలు మున్సిపాలిటీ డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: నగరంలోని గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన కుదింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్ విహార్ వైపు 15 అడుగులు, సి.క్యాంపు వెళ్ళే వైపు 9 అడుగులు తొలగిస్తున్నామని, రూ.28 లక్షలతో చేపడుతున్న ఈ పనులు మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో గెలుపే లక్ష్యంగా బిజెపి

## మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్



ములుగు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: శుక్రవారంవెంకటాపురం మండలం పాత్ర పురం రైతు వేదిక నందు వీరభద్రవరం పంచాయతీ నుండి సోలం చంటి బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది, భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు రా మెల్ల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించిన విధివిధానాల్లో అందరూ పాటించాలని చర్చించారు, బిజెపి పార్టీ అభ్యర్థి సోలం చంటిబాబు ని గెలిపించే విధంగా ఏర్పాటు చేసి గెలిపే ధ్యేయంగా ప్రజల్లోకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, మండల సెక్రెటరీ రామిల్ల రాజు, ఎస్టి మోర్చే ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర రెండవ వార్డు సభ్యులు రాజేశ్వరి, మాటూరు ముత్తయ్య, రా మెల్ల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు గ్రామములో గోడే సరస్వతి నామినేషన్





ములుగు ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగాపేరూరు గ్రామంలోసమితి ప్రెసిడెంట్ గా 20 సంవత్సరాలుగా సర్పంచ్ గా ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు గొడ్డే నాగేశ్వరరావు సతీమణి గుడ్డే సరస్వతి భార్య నామినేషన్ వేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు బొల్లె డే నర్జన్ నూగురు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూణే రాంబాబు తో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైనారు, బి ఆర్ఎస్ బిజెపి, నాయకులు పూర్తిగా మద్దతు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో దాసరి సత్యనారాయణ, శరత్ శ్రీరాములయ్య, కట్ల నరసింహారావు, దనిశెట్టి రాంబాబు, బొల్లె దేవా, రామచంద్ర, తిప్పనపల్లి బాబు, అరికెళ్ల నరేష్, అరికెల రవి, అరికెల సతీష్, తోట సమ్మయ్య, అరికెల సమ్మయ్య, పేట సమ్మయ్య, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థి గా బల్మూరి అక్కమ్మ నామినేషన్ దాకలు



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బల్మూరి అక్కమ్మ పార్టీ నాయకులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకుని శుక్రవారం నామినేషన్ దాకలు చేశారు. శ్రీరంగాపూర్, ఎర్ర పెంట గ్రామ ప్రజలు ఆశీర్వదించి తమను గెలిపిస్తే ఐదు సంవత్సరాలు గ్రామాలకు సేవలు చేస్తానని తెలిపారు. కార్యక్రమం లో మద్దతుగా దారులు సన్నయ్య, గణేష్ లు ఉన్నారు.

# నిరుద్యోగ భృతి హామీని అమలు చేయ్యాలి

## మహేంద్ర నాయుడు

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు



కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ఎన్నికల ముందు యువతను మోసం చేస్తూ, నెలకు ?3000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఘనంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఈ హామీని ఇంకా అమలు చేయకపోవడం తీవ్ర ఆవేదన కలిగించే విషయం అని శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్బంగ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటలు కేవలం ఎన్నికల సమయంలో యువతను మోసం చేయడానికి వేసిన రాజకీయ నాటకం మాత్రమేనని ఇప్పుడు స్పష్టంగా బయటపడుతోంది. నిరుద్యోగ యువత ఆకాంక్షలు, వారి కుటుంబాల కష్టాలు, వారి భవిష్యత్తు అన్నింటితో ప్రభుత్వం చేసిన ఈ రాజకీయ నాటకంను యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రతి విషయంలో ప్రకటనలు, ప్రచారాలు, సభలు, పెద్ద పెద్ద మాటలు తప్ప ఒక్కసారి కూడా ఎన్నికల హామీలపై స్పందించలేదు. ఒక్క రూపాయి కూడా నిరుద్యోగులకు చేరలేదు. ప్రభుత్వం చెప్పిన నిరుద్యోగ భృతి హామీ పూర్తిగా మోసం చేయడానికే అని ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేని పరిస్థితి తన వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. ఎన్నికల హామీ ప్రకారం నెలకు ?3000 నిరుద్యోగ భృతి పథకాన్ని వెంటనే అమలు చేయాలి. పథకానికి సంబంధించిన అర్హతలు, టైమ్‌లైన్, రిజిస్ట్రేషన్ విధానం వంటి వివరాలను తక్షణమే ప్రకటించాలి. రెండు సంవత్సరాల ఆలస్యానికి సంబంధించి పరిహారంగా పెండింగ్ నెలల మొత్తాన్ని కూడా యువతకు చెల్లించాలి. యువతను మోసం చేసినందుకు ప్రభుత్వం పబ్లిక్‌గా క్షమాపణ చెప్పాలి.అని యూత్ కాంగ్రెస్ హెచ్చరిస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, యువత హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతాం. నిరుద్యోగులను మోసం చేసే రాజకీయాలను తిప్పికోడదామని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ ,హనోక్, రాజేశ్వరి ,మహేంద్ర , అంజి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు పెద్దపులి కనువిందు



నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ లో సఫారీలో పర్యాటకులను పెద్దపులి కనువిందు చేసింది. ఈ మేరకు ఫర్హాబాద్ సమీపంలోని ఓ పొదల మాటుగా వచ్చి పర్యాటకులను చూసి గడ్డిలో కూర్చుని ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. దీంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేశారు.

# సర్పంచ్ అభ్యర్థిగా రవీందర్ నాయక్ నామినేషన్ దాఖలు





నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం జిలుగుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా రవీందర్ నాయక్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. అంతకు ముందు జిలుగుపల్లి తండా, జీలుగుపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ మద్దతు దారులతో భారి ర్యాలీ నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం, రైతు వేదికలు, రైతు చనిపోతే 5 లక్షల భీమా, పెన్షన్, వైకుంఠధామాలు ఇంటింటికి మంచి నీళ్లు, లాంటి అనేక పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. సిసి రోడ్డు, వీధి దీపాలు, మురికి కాలువలు లాంటి పథకాలను కేంద్ర ప్రభుత్వ సహకారం లో గ్రామాలను అభిరుద్ది చేసారని. ప్రజలు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ మద్దతు దారుడైన నన్ను గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మద్దతుదారులు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం జిలుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలో జీలుగుపల్లి, జీలుగుపల్లి తండా గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు భారీగా చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ మోసపోయారని, పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందనున్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం లో విసిగిపోయారని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ జోనల్ సెలక్షన్ కు హర్షిత ఎంపిక

## కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ముఖేష్




నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలక్షన్ కిక్ బాక్సింగ్ పోటీలకు లింగాలకు చెందిన హర్షిత ఎన్నికైనట్లు కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, బ్లాక్ బెల్ట్ డాన్-2 మాస్టర్, కోచ్ ముఖేష్ తెలిపారు. మండల కేంద్రమైన లింగాలలోని ముఖేష్ మార్షల్స్ ఆర్ట్స్ కరాటే అకాడమీలో శిక్షకుడు ముఖేష్ చేత శిక్షణ పొందుతున్న హర్షిత నేటి నుండి 7 వ తేది వరకు సంగారెడ్డిలో జరిగే తెలంగాణ ఓపెన్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ 2025-26, అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలక్షన్ పోటీల్లో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 18న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ పోటీల్లో తెల్కపల్లి శాంతినికేతన్ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న హౌదేకరి హర్షిత 37 కేజీ ల విభాగంలో పాల్గొని తనసత్తా చాటుతూ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని గెలుపొందిందని అన్నారు. దేశ నిర్మాణం, మహిళా సాధికారత కోసం క్రీడలను ప్రోత్సహించే ఖేలో భారత్ నీతిలో యువతులకు ప్రత్యేక వేదికైనా ఖేలో ఇండియా అస్మిత జోనల్ సెలక్షన్ కిక్ బాక్సింగ్ పోటీల్లో తమ అకాడమీ విద్యార్థిని మెరుగైన రీతిలో రాణించి అందరికి స్ఫూర్తి దయాకంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీస్తూ ఆసక్తి ఉన్న క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ప్రతి ఒక్కరు చేయూత అందించాలని వెల్లడించారు. ఆత్మరక్షణ క్రీడలైన కరాటే, కిక్ బాక్సింగ్ లు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని, ఆత్మరక్షణ కోసం వీటిలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు.

# పాఠశాల విద్యార్థులకు 110 స్టీల్ ప్లేట్ల పంపిణీ

## బ్యాంకు అకౌంటు అధికారి రామలింగేశ్వర





యాడికి డిసెంబర్ 05 అరుణభూమి న్యూస్: మండల కేంద్రంలోని నంబర్ వన్ పాఠశాలలో శుక్రవారం సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఎస్‌బీఐ శాఖలో అకౌంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రామలింగేశ్వర యాడికి విద్యార్థులకు 110 స్టీల్ ప్లేట్లు అందజేశారు.ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మధ్యా హ్న భోజన పథకంలో విద్యార్థులకు శుభ్రత,సౌకర్యం పెంపొం దించేందుకు స్టీల్ ప్లేట్ల పంపిణీ దోహదపడుతుందని తెలిపారు బ్యాంకు అధికారులు చూపిన సేవాభావాన్ని ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సిబ్బంది మంజునాథ్, శేక్షావలి,పాఠశాల ఉపాధ్యాయులు నబి రసూల్ జయరాంరెడ్డి ప్రతిభ రాణి పాల్గొన్నారు.

# చదువుతోనే ప్రతి ఒక్కరికి వెలుగు

## పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువు ఒక్కటే

## విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఏపీ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

## పిల్లలు సెల్ వాడకం ఉండాలి ...అదే ప్రపంచం కాకూడదు





ఆమడగూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:చదువుతోనే ప్రతి ఒక్కరి జీవితాలకు వెలుగులు ప్రసాదిస్తాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు మండలంలోని మోడల్ స్కూల్ మరియు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు ఇస్తుందని తెలిపారు. మన పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువుతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలల్లో విద్యకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో ఏపీ విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు సైతం ఏపీ విద్యా విధానాల అమలుపై ఆసక్తి చూపిస్తున్నాయని ప్రత్యేకంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా8వేల700 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకొనే సమయంలో సెల్ ఫోన్లను తల్లిదండ్రులు దూరంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసిందని అన్నారు. విద్యాభివృద్ధికి ,విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, చదువే భవిష్యత్ లో పిల్లలకు మంచి ఆస్తి అని పేర్కొన్నారు.విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు సహకార సొసైటీ అధ్యక్షులు మరియు మండల కన్వీనర్, ఓ,గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలేనాయక్, కుమార్ రెడ్డి ,జీసీడిఓ అనిత , ఎంఇఓ సంపూర్ణ , జిలాన్ , ఏ ఎం ఓ చంద్రశేఖర్ , తహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి ఎంపీడీవో మునెప్ప ,మోడల్ స్కూల్ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ , వైస్ చైర్మన్ రాధ ,ఆమడగూరు మండలం హైస్కూల్ చైర్మెన్ శారద ,ప్రధానోపాధ్యాయులు గోపాల్ నాయక్ , శిరీష భాయి ,రమణారెడ్డి , కేజీబీవి పాఠశాల ఎస్ ఓ వెంకటరణమనమ్మ , కూటమి పార్టీల నాయకులు డి కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, టైలర్ రామాంజులు, పిచ్చిలి రెడ్డప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, దొనకొండ రమణప్ప, ఒలిపి కిష్టప్ప, బి వెంకటరమణ, డీలర్,మభాష,కార్యకర్తలు ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల పరిష్కారానికి బాధ్యతాయుతంగా పనిచేయండి

## ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోండి

## ఆమడగూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో అధికారులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డ

## పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ,మాజీ మంత్రి



ఆమడగూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతాయుతంగా అధికారులు పనిచేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. ఆమడగూరు మండల కేంద్రంలోనీ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్రజలు సమస్యలపై అర్జీలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఆమడగూరు, గ్రామాల్లో ఎక్కువగా రెవిన్యు కు సంబంధించిన ఆస్తి విషయాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఆయా మండలాల్లో రెవిన్యూ అధికారులు న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. నల్లమాడ ,ఓడి చెరువు మండలాల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు. వీటిలో విద్యుత్ సమస్యలు ,నూతన గృహాలు ,నూతన పింఛన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య రోడ్లు పారిశుధ్యం ఉపాధి హామీ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పలువురు అర్జీలు సమర్పించారు. గ్రామాల్లో పారిశుధ్యం లేకుండా చూడాలని కోరారు. వీధిలైట్లు తక్షణం ఏర్పాటు చేయాలా చూడాలని సూచించారు. ప్రజల సమస్యల పై తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పేదలకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు జబ్బు చేస్తే ఆ జబ్బు నయం చేసుకోవడానికి ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు డబ్బులు వెచ్చించి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దకొడుకుగా అండగా నిలుస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడ గూరు మండలంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను పేదలకు అందజేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని ఓడి చెరువు మండలం నల్లగుట్టపల్లి చెందిన సాంబశివారెడ్డికి 51వేలు ,నల్లమాడ మండలానికి చెందిన పి రాజారెడ్డికి 41 వేలు తుమ్మల గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డికి 50,వేలు తిప్పేపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డికి రూ.49వేలు సురేష్ రూ.20 వేలు అల్లాపల్లి చెందిన లలితమ్మకు 20వేలు చంద్రకళకు రూ.20వేలు, కురుమాల చెందిన చిన్నప్పకు రూ.71 758 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమడగురు సింగిల్ విండో అధ్యక్షులు, మరియు,మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర,నల్లమాడ మండల కన్వీనర్ మైలే శివశంకర్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప తహసిల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, రామ్నాథ్ రెడ్డి , ఎంపీడీవోలు శ్రీనివాసులు మునెప్ప, పంచాయతీ కార్యదర్శి మమత, చంద్ర, డిజిటల్ అసిస్టెంట్ సోమశేఖర్, వెల్ఫే రెస్టారెంట్ అశోక్, శివప్రసాద్ రెడ్డి అంజన్నప్ప , ఇతర శాఖల అధికారులు ,కూటమీ పార్టీల నాయకులు, ఇందుకూరి, కుమార్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,చినగానిపల్లి వెంకటరెడ్డి ,రాజారెడ్డి, రమణారెడ్డి, నాగేంద్ర రెడ్డి, డి కృష్ణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓ బాలకృష్ణ, టైలర్ రామాంజులు, బోడెప్ప, శ్రీనివాసులు , బోరు రమణ,రామకృష , రామచంద్ర భాస్కర్ ,రమణ , ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్ దొనకొండ రమణప్ప, ఓలిపి కిష్టప్ప, బి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీనివాసులు , డీలర్,మా భాష, పిచ్చిలి రెడ్డప్ప,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక



# విద్యుత్ తోనే జ్ఞానాభివృద్ధి మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ డే














వెల్దుర్తి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: మెగా పేరెంట్స్ డే వేడుకలు వెల్దుర్తి మండలంలోని పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్ డే వేడుకలకు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ హాజరయ్యారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ హాజరు కావడం జరిగింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సహకార సొసైటీ చైర్మన్ బొమ్మన రమాకాంతరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల లో ప్రిన్సిపల్ షబానా బేగం ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చదువుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్ లు రాజేష్, బాబురావు, సూరి పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో నిందితులకు జైలు శిక్ష

రేపల్లె డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: రేపల్లెలో ఏడేళ్ల కిందట వ్యక్తిపై జరిగిన హత్యాయత్నం కేసులో ముద్దాయిలు ఏడుగురికి న్యాయమూర్తి వెన్నెల జైలు శిక్ష విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లె పట్టణము లోని చిన్న మసీదు సెంటర్ నందు 2018 జూన్ పదవ తేదీ రాత్రి 9 గంటల సమయములో పాత కక్షలు మనసులో పెట్టుకుని విశ్వనాధపల్లి మాణిక్యారావు, విశ్వనాధపల్లి విజయనాగేశ్వరరావు, విశ్వనాధపల్లి నరసింహారావు, కన్నా రాజశేఖర్, కన్నా నా%శీ%చారయ్య , విశ్వనాధపల్లి మాధవి, కన్నా వెంకటేశ్వరమ్మ అను వారు తనపై దాడి చేసి హత్యాయత్నం చేశారని చిప్పల బాబురావు రేపల్లె పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేశారు. అప్పటి ఎస్సై కరుణాకర్ సిఆర్ నెంబర్ 199/2018 అండర్ సెక్షన్ 307, 323, 324, 354, ఆర్ /డబ్ల్యూ 34 ఐపీసి కింద కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఎస్సై లక్ష్మినారాయణ రెడ్డి, షేక్ అబ్దుల్ రజాక్ ముద్దాయిలను అరెస్ట్ చేయగా రజాక్ చార్జ్ షీట్ దాఖలు చేసారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ అదేశాల మేరకు రేపల్లె డి.ఎస్.పి శ్రీనివాసరావు సూచనలతో రేపల్లె పోలీస్ స్టేషన్ సిఐ ఎ.మల్లికార్జునరావు సాక్షులను సకాలములో కోర్టులో హాజరుపరిచి సాక్ష్యం చెప్పించారు. కోర్టులో సీనియర్ ఏపీపీ అనగాని శ్రీనివాసమూర్తి ఈ కేసులో ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కేసు విచారణలో భాగంగా రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో ఏడుగురు ముద్దాయిలపై నేరం నిరూపణ అయినందున న్యాయమూర్తి వెన్నెల వారికి ఒక్కొక్కరికి రూ.1000 లు జరిమానా, ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. ఈ కేసులో కోర్టు కానిస్టేబుల్ వీర్ల%శీ%కయ్య ఏపీపీకి సహకరించారు.

# ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేట్ తప్పనిసరిగా చేయించుకోవాలి









నంద్యాల ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేషన్ తప్పక చేయించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాస్థాయి ఆధార్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ.... ఆధార్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఆధార్ అప్డేషన్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాలు ఆధార్ నమొదు కెంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది. 5 నుంచి15 సంవత్సరాలు దాటిన పిల్లలు తమ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరిగ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవడం, విద్యాసంస్థల్లో ప్రవేశం, బ్యాంకుల్లో ఖాతాలు తదితర అవసరాలకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం బిడ్డపుట్టిన వెంటనే శిశుకు కూడా ఆధార్ కార్డు ఇచ్చేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శిశు ఆధార్ నమోదు, అప్డేట్ తప్పనిసరి బిడ్డ పుట్టిన వెంటనే ప్రతి శిశువుకు ఆధార్ నమోదు చేయించడంతో పాటు.. ఐదేళ్లు పూర్తయిన వెంటనే.. బయోమెట్రిక్ నమోదు చేయించాలని.. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు “శిశు ఆఫ్” ద్వారా తల్లిదండ్రుల ఆధార్ వివరాల ఆధారంగా తప్పనిసరిగా ఆధార్ నెంబర్ నమోదు చేయాలని.. 5 సంవత్సరాల 4 నెలలు పూర్తి అయిన తర్వాత పిల్లల ఫింగర్ ప్రింట్ తో బయోమెట్రిక్ సీడింగ్ చేయించాలన్నారు. ఈ ప్రక్రియను వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో చేపట్టాలన్నారు.

# జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం






వెల్దుర్తి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పాత బస్టాండ్ ఆవరణంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని జిల్లా నాయకుడు బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరం

## ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్



కొత్తపల్లి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: అన్యాయలు, అక్రమాలు అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ అన్నారు. అయన శుక్రవారం మండల కేంద్రం కొత్తపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు కొత్తపల్లి ఎస్సై జయ శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అయన మాట్లాడుతూ.. బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. 14-18 ఏళ్ల పిల్లలు మాకు అన్ని తెలుసు అనే భావనలో ఉంటారని.. ఇది సరికాదన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే నిజాలు గ్రహించాలన్నారు. మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులు జీవిత లక్ష్యాలు సాధించగలరన్నారు. విద్యార్థులు, మహిళలు ప్రయాణాల్లోగాని, నివాస ప్రాంతాల్లో గాని ఇబ్బందులకు గురైతే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారమిస్తే పోలీసులు రక్షణ కల్పించి సాయం చేస్తారన్నారు. పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, సమాన పనికి సమాన వేతనం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ నెల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.విద్యార్థులు చదువుతో పాట సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.ఇతరులు చేసే పనులను బట్టి గుడ్ టచ్ బ్యాచ్ టచ్ తెలుసుకొని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణాబాయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో పర్యటించిన టిడి జనార్ధన్..!




కారంపూడి ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్దన్ పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి కొద్దిసేపు గడిపారు . అనంతరం శివరామయ్య, సాంబశివరావు గృహాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఇప్పటికైనా మారకుంటే జీవితాంతం ప్రతిపక్షంలోనే కూర్చుంటారని విమర్శించారు. ఆయన మాయమాటలు నమ్మి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ట భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యాలు నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## టిడిపి యువ నాయకులు కాకర్ల శాంతికుమార్?




దేవనకొండ డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:: లక్ష్యాలు నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని టిడిపి యువ నాయకులు కాకర్ల శాంతికుమార్ పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీకాత్మకంగా నిర్వహించిన ఉపాధ్యాయ%-%తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల, ఎఫ్ ఆర్ హై స్కూల్లలో నిర్వహించిన సమావేశంలో కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక అభినందనలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని విధాలా విద్యార్థుల అభ్యున్నతినే లక్ష్యంగా చేసుకుని కృషి చేస్తోందన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ౦ ఈ మూడు వర్గాలు తమ తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు బాధ్యతగా చదివి తమ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలలో 12 తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. క్రీడా మైదానం లేకపోవడం, త్రాగునీటి సమస్య వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి,విద్యాశాఖ మంత్రి కి పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినట్లు, అలాగే ఆలూరు నియోజకవర్గం ఇంచార్జి వైకుంఠం జ్యోతి దృష్టికి కూడా ఈ అంశాలను తెలిపానన్నారు . సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కూటమి నాయకులు విద్యా కమిటీ చైర్మన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయంగా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన కోడుమూరు ఎమ్మెల్యే



కోడుమూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:కోడుమూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఏ ప్రజా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావచ్చని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. శు క్రవారం నాడు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి నివాసంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ లో నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు అర్జీలు అందించారు. ఈ అర్జీలలో కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించారు. మరికొన్ని అర్జీలను సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఆ యొక్క సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి ఆదేశించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో , నేను ఎమ్మెల్యేగా ఉండి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుండడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం కొంతమంది ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం

## మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0







మాచర్ల ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: మాచర్ల టౌన్ లో 24,25 వార్డు లలో గల ప్రభుత్వ మండల పరిషత్ మోడల్ ప్రాధమిక పాఠశాలలో జరిగినటువంటి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మాచర్ల పట్టణ టిడిపి 25వ వార్డు ఇంచార్జి - దొడ్డా. చందు 24 వ వార్డు ఇంచార్జి - కోమటి. వీరు స్కూల్ ప్రిన్సిపాల్ బాలు నాయక్ ఖాబీర్ మాస్టర్ తోటి ఉపాధ్యాయులు,విద్య కమిటీ చెర్మన్ వార్డు,గ్రామ నాయకులు మారుతీ, శేఖర్, లక్ష్మణ్ (జనసేన ), విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొనటం జరిగింది.

# కోడుమూరు మండల వ్యాప్తంగా సాగిన మెగా పిటిఎం - 3.0






కోడుమూరు డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటిఎం 3.0 ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమావేశం కోడుమూరు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జరిగింది. ఈ యొక్క సమావేశంలో ప్రధానంగా ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థిని ,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ సమావేశమునకు హాజరయ్యారు. ప్రధానంగా ఈ సమావేశాలలో విద్యార్థుల యొక్క పరీక్షల ప్రతిభ ను వారి తల్లిదండ్రులకు ఆయా ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ కొంతమంది కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారని, అటువంటి వెనుకబాటుతనాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు సవరించి మంచి ఉత్తీర్ణత శాతాన్ని ఇవ్వాలని ,పిల్లలను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు మాట్లాడారు. అదే సందర్భంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు వేదికనుద్దేశించి మాట్లాడుతూ కొంతవరకు తమ పిల్లలతో తల్లిదండ్రులు ఇంటిదగ్గర విద్యా విషయాల గురించి చర్చించాలని , ఏమైనా సమస్య అనిపిస్తే ప్రభుత్వ ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని టీచర్లు అన్నారు. ఈ కార్యక్రమాలలో కోడుమూరు మండల తాసిల్దార్ బి. నాగరాజు మరియు ఎంపీడీవో ఏ.సీ. రాముడు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు, విద్యా కమిటీల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగంలో విప్లమాత్మకమైన మార్పులు

## యాగంటి






మాచర్ల ప్రతినిధి డిసెంబర్ 5 అరుణభూమి న్యూస్: 2029 నాటికి దేశంలో ఏపీ విద్య వ్యవస్థని నెంబర్-1 గా తీర్చిదిద్దటమే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లక్ష్యమని అందుకు కావాల్సిన ప్రతి పనిని ముందుండి నడిపిస్తున్నారు నారా లోకేష్ బాబు అని వెల్లడించారు.విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో విద్యారంగాన్ని పెను మార్పులకు నాంది పలికాడు నారా లోకేష్ బాబు అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల వల్ల ప్రభుత్వ స్కూల్స్ ప్రైవేట్ స్కూల్స్ కి దీటుగా ఎదిగాయని 2025 పదవ తరగతి ఫలితాలు అందుకు నిదర్శనమని వెల్లడించారు..పల్నాడు జిల్లాలోనే పదో తరగతి ఫలితాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించింది ఒప్పిచర్ల గ్రామ విద్యార్థిని 598 మార్కులు సాధించింది అనిఅనిమార్కులు సాధించింది అని గుర్తు చేశారు.నారా లోకేష్ బాబు తీసుకువచ్చిన మార్పులు వల్ల 2025 పదో తరగతి పరీక్షలు ఫలితాలు ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అని గుర్తు చేశారు.కొడుకుతో సమానంగా కూతుర్ని కూడా చదివించాలని ఈరోజు మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా మహిళలు ముందంజలో ఉన్నారని కాబట్టి బాల బాలికల మధ్య వ్యత్యాసం చూపించకుండా ఉండాలని తల్లిదండ్రులని కోరారు.విదేశాలు కు ప్రభుత్వ టీచర్స్ ను పంపించి అక్కడ జరుగుతున్న విద్యావ్యవస్థని పరిశీలించి మంచి విద్యని మన రాష్ట్రంలో అమలుపరిచి మన రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులను ప్రపంచంలో అన్ని దేశాల విద్యార్థులకు పోటీపడేలా విద్యా బోధన చేయటమే నారా లోకేష్ బాబు ఆశయము అని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు.విద్య రంగాన్ని పటిష్టం చేయటం కొరకు మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ నిర్వహిస్తుంది కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు.విద్యా ప్రమాణాలు పెంచడమే నారా లోకేష్ ముఖ్య ఉద్దేశం అని వెల్లడించారు.. ప్రతి స్కూల్లో చదువుకునే విద్యార్థి విద్యార్థులకు మధ్యాహ్నం పూట సన్న బియ్యంతో కూడిన పౌష్టిక ఆహారం ఇవ్వడం జరుగుతుందని అలాగే బుక్స్, యూనిఫామ్ షూస్, స్కూల్ బ్యాగ్స్ అన్ని రకాల స్టడీ మెటీరియల్ స్కూల్లోనే ఏర్పాటు చేయడం జరుగుతుంది అని వెల్లడించారు..అలాగే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15000 రూపాయలు తల్లి అకౌంట్లో వేయడం జరుగుతుందని అని భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయని విధంగా విద్య రంగానికి వేల కోట్లు ఖర్చు పెడుతున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమే అని మెగా పేరెంట్స్ -టీచర్స్ మీట్ యాగంటి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కేశవ రెడ్డి,ఆవుల వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ శాంత కుమారి ,కొమెర శివ,వార్డు కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి , గోబూరి ఏడుకొండలు, బచ్చు శ్రీను,గోలివెంకటేశ్వర్లు ,పిన్నంశెట్టి కృష్ణ, చెన్న, మరియు పిల్లల తల్లిదండ్రులు నెహ్రూ నగర్ నాయకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by RACHAKONDA CHANDRA SEKHAR RAO , H. NO. 14-15/3, INDIRA GANDHI NAGAR, MANDAL-VELDURTHI, KURNOOL, ANDHRA PRADESH - 518216, Printed at VSAR PUBLICATIONS , 41/1077,SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002. E-mail : arunabhumi6@gmail.com. RNI : APTEL/25/A1236, Cell : +91 99899 24749